విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

ఆదివారం 23, జూన్ 2024 4పేజీలు

సోమవారం కలెక్టరేట్‌లో ప్రజాసమస్యల పరిష్కార వేదిక

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు : ప్రతి సోమవారం "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం హరినారాయణన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 24వ తేదీ సోమవారం నుంచి ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి నెల్లూరు కలెక్టరేట్‌లో తిక్కన ప్రాంగణంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తామని చెప్పారు. అలాగే ఆయా శాఖల అధికారులందరూ తమ పరిధిలోని అర్జీలను మీకోసం వెబ్ సైట్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. జిల్లాస్థాయి అధికారులందరూ ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరుకావాలన్నారు. ప్రజలందరూ తమ సమస్యలపై అర్జీలను అందజేసి ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపు నిచ్చారు.

ఉల్లిపాయలు,టమోటాల

ధరలు పెరగకుండా చర్యలు: జెసి

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు : జిల్లాలో ఉల్లిపాయలు, టమోటాల ధరలు పెరగకుండా ముందస్తుచర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ సేదుమాధవన్‌అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో నిజాయింట్ కలెక్టరు చాంబర్‌లో జిల్లా ధరల పర్యవేక్షణ కమిటీ సమావేశం జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఎండ వేడిమి ప్రభావంతో టమోటాలు, ఉల్లిపాయలతో పాటు ఇతర కూరగాయలు దిగుబడులు గణనీయంగా తగ్గాయని, దీంతో ధరలు పెరిగాయని, ప్రతిఏటా ఇదే పరిస్థితి నెలకొంటుందని అధికారులు జేసీకి వివరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ టమోటాలు, ఉల్లిపాయల ధరలను స్థిరీకరించుటకు చర్యలు తీసుకోవాలని, అవసరమైతే పొరుగు జిల్లాల నుంచి టమోటాలు, ఉల్లిపాయలను సేకరించి రైతుబజార్లలో ద్వారా ఎలాంటి లాభనష్టాలు లేకుండా వినియోగదారులకు విక్రయించాలన్నారు. మార్కెటింగ్, పౌరసరఫరాలు, తూనీకల కొలతలు, ఉద్యాన, వ్యవసాయ శాఖల అధికారులతో ఏర్పాటైన విజిలెన్స్ కమిటీ ద్వారా వ్యాపారస్తుల దుకాణాలు, గోదాముల్లో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించాలన్నారు. ఎవరైనా అవసరానికి మించి ఎక్కువ స్టాకు నిల్వ చేసి అధిక ధరలకు విక్రయించినట్లు గుర్తిస్తే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో మార్కెటింగ్ ఏడి అనితకుమారి, జిల్లా వ్యవసాయాధికారి సత్యవాణి, ఎపిఎంఐపి పిడి శ్రీనివాసులు, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటరమణ, తూనీకల కొలతల డిసి ఇసాక్, రైతు బజారు అధికారులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు : సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్నుండి మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు, గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులు, మండల వైద్యాధికారులతో డయేరియా నియంత్రణ, సీజనల్ వ్యాధులు, పారిశుద్ధ్య కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో డయేరియా నియంత్రణపై జులై ఒకటో తేదీ నుండి ఆగస్టు 31వ తేదీ వరకు గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం కల్పించాలని ఆయన చెప్పారు. జిల్లాలో డయేరియా నియంత్రణకు ప్రణాళికలు తయారు చేయాలని అని చెప్పారు. జిల్లాలో జిల్లాలో డయేరియా మరణాలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. జిల్లాలో త్రాగునీరు కలుషితమైన ప్రాంతాల్లో ప్రజలు నీటిని వినియోగించ కుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లాలో అర్బన్ ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్లు, గ్రామీణ ప్రాంతాల్లో ఎం.పి.డి.ఓ లు తాగునీటి పథకాలను పరిశీలించాలన్నారు. జిల్లాలో 0 నుండి5 సంవత్సరాల లోపు పిల్లలు డయేరియా మరణాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అంటువ్యాధులపై ఇంటికి ఇంటికి వెళ్లి ప్రజలకుఅవగాహన కల్పించాలన్నారు. జిల్లాలోని త్రాగునీటి రక్షిత పథకాలను ప్రతి 15 రోజులకు ఒకసారి శుభ్రపరచాలన్నారు. త్రాగునీటి ట్యాంక్ లు శుభ్రం చేసిన వెంటనే క్లోరినేషన్ చేయాలన్నారు. జిల్లాలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో సంబంధిత అధికారులు నీటి నమూనాలు తీసి తప్పనిసరిగా పరీక్షలు చేయాలన్నారు. జిల్లాలో నీటిఓవర్హెడ్ టాంక్స్ మరమ్మతులు ఉంటే వెంటనే చేపట్టాలన్నారు. జిల్లాలోఫుడ్ఇన్స్పెక్టర్లు తాగునీటి ఆర్.ఓ ప్లాంట్స్‌ను తనిఖీలు చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా పరిషత్ సీఈవో కన్నమనాయుడు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పెంచలయ్య, జిల్లా పంచాయతీ అధికారి సుస్మిత, తదితరులు పాల్గొన్నారు.

అర్బన్ బ్యాంకులో త్వరలో ఏటీఎంను ప్రారంభిస్తాం

108వ మహాజన సభలో చైర్మన్ అరిగెల నాగేంద్ర సాయి

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు: నెల్లూరు కోపుదు అర్బన్ బ్యాంకు మెయిన్ బ్రాంచ్ లో త్వరలో ప్రజల సౌకర్యార్థం ఏటీఎం ను ప్రారంభించడం జరుగుతుందని అదేవిధంగా వేదాయపాలెం బ్రాంచ్ కి సొంత భవనం ఏర్పాటు చేయడం జరుగుతుందని బ్యాంక్ చైర్మన్ అరిగెల నాగేంద్ర సాయి తెలిపారు. శనివారం నెల్లూరు టౌన్ హాల్లో జరిగిన అర్బన్ బ్యాంక్ 108 మహాజన సభలో ఆయన మాట్లాడుతూ 5000 రుణలను ఇచ్చేటువంటి స్థాయిలో ప్రారంభమైన బ్యాంకు ఈరోజు 50 లక్షల వరకు రుణాన్ని అందించేందుకు సిద్ధమైందని. అయితే రిజర్వ్ బ్యాంకు పెట్టినటువంటి కొన్ని నిబంధనల వలన ఇంటి రుణాలు తాత్కాలికంగా తగ్గించడం జరిగిందని అన్నారు. అయితే కోవిడ్ సమయంలోను కూడా బ్యాంకు లాభాల బాటలో నడిచింది తప్ప ఏ రోజు నష్టాల లోకి వెళ్లలేదని ప్రస్తుతం ఎన్పీఏ శాతం4.21 ఉంది అంటే దాన్ని దాని వెనుక సిబ్బంది కృషి ఎంతో ఉందనినాగేంద్ర సాయి అన్నారు. ఏ బ్యాంక్ అయినా ముందుకు వెళ్లాలంటే ప్రజలకు సేవలు అందించాలంటే బ్యాంకులో రుణాలు తీసుకున్నటువంటి రుణగ్రస్తులు వారి రుణాలకు సంబంధించినవాయిదాలను సక్రమంగా క్రమం తప్పకుండా చెల్లించిన నాడే బ్యాంకుమరింత పురోగతి సాధిస్తుందనిఅన్నారు. లాభవేక్ష లేకుండా సేవా దృక్పథంతో దేశవ్యాప్తంగా 1500 పైగా అర్బన్ బ్యాంకులు జాతీయ బ్యాంకులకు తీటుగా ప్రజల యొక్క ఆర్థిక అవసరాలకు రుణాలు అందిస్తున్నాయని అందులో మన నెల్లూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు కూడా ఒకటి అని సగర్వంగా తెలియజేస్తున్నానని అన్నారు. ఈ సందర్భంగా బ్యాంకులో సక్రమంగా ఈఎంఐ చెల్లిస్తున్న 20 మంది నీ ఘనంగా సత్కరించారు అదేవిధంగా బ్యాంకు సభ్యులు, డిపాజిట్ దారుల యొక్క పిల్ల లు ఈ విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో 500 కంటే అధికంగా మార్కులు సాధించిన 6 మందికి ప్రోత్సాహకంగా 5000 రూపాయలు నగదు బహుమతిని అందజేయడం జరిగింది. అలాగే బ్యాంకు అభివృద్ధిలో పాలకవర్గానికి సభ్యులకు ఖాతాదారులకు ఎన్నో సేవలు అందిస్తున్నటువంటి సిబ్బందిని ఈ సందర్భంగా చైర్మన్ ప్రత్యేకంగా అభినందిస్తూ వారందరికీ మెమొంటోలను అందజేశారు. బ్యాంకు ఇంచార్జ్ సిఈవో ఎం అనిత 2023-2024 వ సంవత్సర పరిపాలన నివేదికను మహాజన సభలో ప్రవేశ`పెట్టగా సభ్యులందరూ ఆనివేదికను ఏకగ్రీవంగాఆమోదం తెలియజేశారు. ఈ సభ లో బ్యాంకు ఉపాధ్యక్షులు నల్లగండ్ల శ్రీనాథ్ డైరెక్టర్లు కె వినోదిని, ఎస్ మహేశ్వరమ్మ, పి జయ కోటేశ్వరరావు, మజ్జిగ ప్రభాకర్ రెడ్డి, అత్రవణంనాగలక్ష్మి, కనుపర్తి శ్రీనివాసమూర్తి మన్యం జీవన్ శేఖర్ రెడ్డి, షేక్ అమర్ కాసిం, షేక్ లతీఫ్ అహ్మద్, లతోపాటు బ్యాంకు సిబ్బంది బ్యాంకు సభ్యులు ఖాతాదారులుపలువురు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠ్య పుస్తకాల్లో క్యూఆర్ కోడ్

సరళంగా అభ్యసన విద్యార్థులకు ఎంతో ఉపయుక్తం

విశాలాంధ్ర– కొండాపురం: గతంలో ఎవరైనా ఒక విద్యార్థి ఏరోజైనా పాఠశాలకు వెళ్లకపోతే తరగతి గదిలో ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను ఆరోజు విద్యార్థి కోల్పోవడం జరిగేది. ఒకవేళ బడికి వెళ్లినా ఉపాధ్యాయులు చెప్పే పాఠం సరిగా అర్థం కాకపోతే ఇబ్బందులే. సందేహాలను తీర్చుకోవడం కోసం ఉపాధ్యాయులను మళ్ళీ అడగడమో లేదా స్నేహితుల మీదనో ఆధారపడాల్సి వచ్చేది. ఈ సమస్యలకు ముగింపు పలుకుతూ రాష్ట్ర ప్రభుత్వం పాఠ్య పుస్తకాల ముద్రణలో ఆధునిక సాంకేతికత క్యూఆర్ కోడ్ లను తీసుకుని వచ్చింది. వీటి సాయంతో విద్యార్థులు పాఠాన్ని మళ్లీ మళ్లీ వినవచ్చు ,దృశ్య రూపంలోనూ వీక్షించ వచ్చు. ప్రభుత్వం అందజేసే పాఠ్య పుస్తకాల ముద్రణ ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంది. ప్రతి పాఠ్యాంశానికి క్యూఆర్ కోడ్ లను ముద్రించి పాఠ్యపుస్తకాలకు కొత్త సొబగులను తీసుకొచ్చింది. వీటిని స్కాన్ చేయడం ద్వారా విద్యార్థులు తమ అభ్యసనను మరింత మెరుగుపరుచుకోవచ్చు. తరగతి గదిలో వినలేక పోయిన పాఠాలను మళ్లీమళ్లీ వినవచ్చును, చూడవచ్చును మరియు సందేహాలను నివృత్తి చేసుకోవచ్చును. గతంలో విద్యార్థులు ఏదైనా కారణం చేత పాఠశాలకు వెళ్లలేక పోయినా, తరగతి గదిలో ఉపాధ్యాయుడు చెప్పిన పాఠం అర్థం కాకపోయినా గందర గోళానికి గురయ్యేవారు. మళ్లీ ఉపాధ్యాయుడిని అడగలేక, పాఠ్యాంశం అర్థం కాక అభ్యసనలో వెనకబడేవారు. ఈ సమస్యలకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం అన్ని పాఠ్య పుస్తకాలను క్యూఆర్ కోడ్ లతో రూపొందించింది. ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు అన్ని సబ్జెక్టుల పాఠ్య పుస్తకాల పైన వీటిని తీసుకువచ్చారు . గతంలో పాఠ్య పుస్తకం మొత్తానికి కలిపి ఒకటే క్యూఆర్ కోడ్ ఉండేది. కానీ ఇప్పుడు ప్రతి పాఠానికి క్యూఆర్ కోడ్ ను ముద్రించారు. క్యూఆర్ కోడ్ ను స్మార్ట్ ఫోన్ తో స్కాన్ చేయడం ద్వారా డిజిటల్ పాఠాలను చక్కగా వినొచ్చు, చూడొచ్చు. దీనివల్ల అభ్యసన మెరుగుపడుతుందని నిపుణులు చెబుతున్నారు. గతంలో గూగుల్ ప్లే స్టోర్ నుంచి దీక్ష యాప్ డౌన్ లోడ్ చేసుకుని ఉపాధ్యాయుడు లేదా విద్యార్థి అనే ఆప్షన్ ఎంచుకొని డిజిటల్ పాఠాలను వినాల్సి వచ్చేది. ఇప్పుడు దీక్ష యాప్ అవసరం లేకుండానే గూగుల్ లెన్స్ ద్వారా క్యూఆర్ కోడ్ లను స్కాన్ చేసి పాఠ్యాంశాలు వినవచ్చు. ప్రభుత్వం ఈ విధానం

సరళంగా అభ్యసన విద్యార్థులకు ఎంతో ఉపయుక్తం

(మొదటి పేజీ తరువాయి) తీసుకుని రావడంతో విద్యార్థులకు మరింత ప్రయోజనకరంగా ఉంది.

అభ్యసన సరళతరం :: క్యూఆర్ కోడ్ లతో అభ్యసన మరింత సరళతరమైంది. విద్యార్థులు కఠినంగా భావించే గణిత భావనలను ఈ విధానం ద్వారా సులభంగా అర్థం చేసుకోవచ్చు. విద్యార్థులకు పాఠ్యాంశాలపై మరింత అవగాహన కలుగుతుంది. పాఠ్యాంశాల పునఃశ్చరణకు ఈ విధానం ఎంతో ఉపయోగ పడుతుంది. దృశ్య రూపంలో పాఠాలను వినడం ద్వారా త్వరగా అర్థం చేసుకోవడమే కాకుండా ఎక్కువ కాలం గుర్తుంటుంది

బెదిరించి రాజీనామా చేయించారు

విశాలాంధ్ర–ముత్తుకూరు: గత ఎన్నికలకు ముందు కృష్ణపట్నం కు చెందిన వైసిపి నాయకులు రాజీనామా చేసి కాకాని గోవర్ధన్ రెడ్డి గెలుపును కృషి చేయాలని తమను బెదిరించి వాలంటరీ కి రాజీనామా చేయించారని కృష్ణపట్నం వాలంటీర్లు శనివారం మండల పరిషత్ పరిపాలన అధికారి లక్ష్మణరావుకు తెలిపారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తమ కార్యకర్తలైన మీకు వాలంటరీ ఉద్యోగం ఇప్పించడం జరిగిందని, అలాంటప్పుడు తమ పార్టీ సర్వేపల్లి అభ్యర్థి అయిన కాకాని గోవర్ధన్ రెడ్డి నీ గెలిపించాలని తిరిగి తమ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మిమ్మల్ని వాలంటీర్లుగా నియమిస్తామంటూ లేకపోతే మీపై చర్యలు తీసుకోవడం జరుగుతుందంటూ తమను బెదిరించి రాజీనామా చేయించారని వారు ఎంపీడీవోకు తెలిపారు. దీంతో ఎంపీడీవో వారితో మాట్లాడుతూ మీ రాజీనామా పత్రాలను జిల్లా కలెక్టర్కు పంపడం జరిగిందని తన చేతిలో ఏమీ లేదని మీతో పక్కాగా లిఖితపూర్వకంగా రాయించుకోవడం కూడా జరిగిందని ప్రస్తుతం ఇది తన పరిధిలో లేదని ఆయన వారికి బదులిచ్చారు.

శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ హుండీ లెక్కింపు

మాలకొండ ఆదాయం రూ 11.40.170

విశాలాంధ్ర -వలేటివారిపాలెం: మండలంలోని ఐవారిపల్లె పంచాయతీ లో వెలసియున్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి మాలకొండ శనివారం వివిధ రూపాలలో ఆదాయం రూ 11.40170 రూపాయలు వచ్చినట్లు శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ డిప్యూటీ కమిషనర్ కెబి శ్రీనివాసరావు తెలియజేశారు.

గోనుపల్లి పాఠశాలను సందర్శించిన చెన్ను తిరుపాల్ రెడ్డి

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు మండలంలోని గోనుపల్లి ఉన్నత పాఠశాలను శనివారం రాపూరు మండల తెలుగు దేశం పార్టీ ప్రముఖులు మ రియు ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెం చలకోన దేవస్థాన ట్రస్టు బోర్డ్ మాజీ చైర్మన్ చెన్ను తిరుపాల్ రెడ్డి సంద ర్శించడం జరిగింది.పాఠశాల ప్రధా నోపాధ్యాయులు ఆచార్యా నాగేంద్ర కుమారు సాదరంగా అహ్వానించార ఆ సమయంలో రాగి జావ నిమిత్తం మధ్యాహ్న భోజన నిర్వాహకులు శంకరమ్మకి ప్రభుత్వం అందజేస్తున్న రాగిపిండి, బెల్లం నాణ్యత ను పరిశీలించారు. అనంతరం పాఠశాల ప్రార్థనా కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన సమ రూప దుస్తులు (యూనిఫాం) పంపిణీ చేయడం జరిగింది.విద్యార్థుల కు కావాల్సిన మౌలిక సదుపాయాలు గురించి, పాఠశాలకు ఆటస్థలం కేటాయించేటట్లు చూడాలని, విద్యార్థులకు భోజనం చేయడానికి అవసరమైన డైనింగ్ హాల్ ఏర్పాటు చేయాలని విద్యార్థులు, తల్లిదండ్రులు టీచర్లు మరియు ప్రధానోపాధ్యాయులు ఆచార్య నాగేంద్ర కుమార్ కోరడం జరిగింది. అందులకు చెన్ను తిరుపాల్ రెడ్డి సమ్మతించారని. ప్రధానోపాధ్యాయులు అచార్య నాగేంద్ర కుమార్ తెలియజేసారు

ఏసీనగర్ పంట కాలువ పూడిక తీయించండి

మాజీ కార్పొరేటర్ ఉచ్చి

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు : నెల్లూరు కార్పొరేషన్14వ డివిజన్ ఏసీనగర్ ప్రధాన పంట కాలువ అయిన దేవుడు కాలువసిల్ట్ తో,ప్లాస్టిక్ కవర్లతో పూర్తిగా పూడిపోయి డ్రైనేజీ పారుదల ఆటంకం కలిగి డ్రైనేజీ నీరు రోడ్ల మీదకు వస్తున్నందున ఆ కాలువను వెంటనేపూడికతీయించి డ్రైనేజీ పారుదల సౌకర్యాన్నిమెరుగు పరచమని నెల్లూరు మున్సిపల్ కమిషనర్ వికాస్ మర్మత్ కిమాజీ కార్పొరేటర్ ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్ వినతి పత్రంఇ చ్చి అభ్యర్థించారు. ఈ సందర్భంగా భువనేశ్వరి ప్రసాద్ కమిషనర్ కి వివరిస్తూ 2015లో నేను కార్పొరేటర్ గా ఉన్నప్పుడు ఈ కాలువను పూర్తిస్థాయిలో అడుగు ఫ్లోరింగ్ వరకు సిల్ట్ తీసి ఆ సిల్ట్ ను ట్రాక్టర్ల ద్వారా బయటకు తరలించామని దాని తరువాత ఇంతవరకు పూడిక

తీయనందున కాలువ పూర్తిగా పూడిపోయి మురుగు నీటి పారుదల ఆటంకం కలిగి రోడ్ల మీదకు, ఎత్తు తక్కువగా ఇళ్లల్లోకి నీరు చెరుతోందని కమిషనర్ కి భువనేశ్వరి ప్రసాద్ వివరించారు.అదేవిధంగా ఆ కాలువ మీద ఉన్నటువంటి రోడ్డు క్రాసింగ్ కల్వర్టులు పాతవి అయినందువల్ల అవి పూడిపోయి నీటిపారుదల కూడా ఆటంకంగా ఉన్నాయని ఆ కల్వర్టులనుకూడా కొత్తగానిర్మాణం చేసి ఎత్తుచేసినట్లయితే నీటిపారుదల సాఫీగా సాగుతుందని కమిషనర్ కి వివరించారు. దీనిపై స్పందించిన కమిషనర్ త్వరలో ఈ పనిని చేపడతామని కాలువ పూడికతీత, కల్వర్టుల నిర్మాణం కొరకు ఎస్టిమేట్లు చేయమని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

వరంగల్లో జులై 7న జరిగే మాదిగల

ఆత్మగౌరవ మహా కవాతును జయప్రదం చేయండి

విశాలాంధ్ర–కందుకూరు రూరల్ : ఉద్యమం ప్రారంభించి 30 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా హలో మాదిగ ఛలో వరంగల్ అనే నినాదంతో జులై 7వ తేదిన వరంగల్ లో జరిగే మాదిగల ఆత్మ గౌరవ మహా కవాతును జయప్రదం చేయడం కోసం మంద కృష్ణమాదిగ ఆదేశాల మేరకు పందలపాడు గ్రామంలో మాదిగల ఆత్మగౌరవ సన్నాహక కవాతును నిర్వహించినట్లు ఎం ఆర్పిఎస్ మాజీ జిల్లా అధ్యక్షులు ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు వర్ల దేవదాసు మాదిగ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 30 సంవత్సరాల సుదీర్ఘ ఎం ఆర్ పి ఎస్ పోరాటం మాదిగలకు ఆత్మ గౌరవ%శీ% తో పాటు సమాజానికి మేలు చేసి%శీ% దన్నారు. గుండెజబ్బు పిల్లల,వికలాంగులు, వృద్ధుల వితంతువుల కోసం ఎం ఆర్ పి ఎస్ఆనేక పోరాటాలు చేసి ఫలితాలు సాధించింది అన్నారు.మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ప్రపంచం నివ్వెరపోయే విధంగా వరంగల్ లో లక్షలాదిమంది మాదిగల తో మాదిగల ఆత్మ గౌరవ మహా కవాతు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.దీనికోసం ప్రతి విద్యార్థి యువకుడు తప్పనిసరిగా తెల్ల షర్టు నల్ల ఫ్యాంటు వేసుకుని కవాతుకు సిద్ధమైతరలి రావాలి అన్నారు. అన్ని గ్రామాల్లో ఆరో తారీఖున జెండా ఆవిష్కరణ జరుపుకొని ఏడో తారీఖున ప్రతి యువకుడు విద్యార్థి వరంగల్లో ఉండేవిధంగా కార్యశరణ వేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ %+%. కాంతారావు మాదిగ, ఎంఆర్పిఎస్ ఎం ఎస్ ఎఫ్ నాయకులు రాజేష్ నరేష్,కిషోర్, మహేంద్ర విల్సన్, బాలయ్య,కిరణ్, రూబెన్, పేతురు రాజా చింటు, జోహార్స్ జస్వంత్,యువకులు పాల్గొన్నారు.

వైభవంగా సీతారామ కళ్యాణ మహోత్సవం

విశాలాంధ్ర–ఉదయగిరి: మండల పరిధిలోని గంగిరెడ్డిపల్లిలో శ్రీ అనంతపూరి గంగా భవాని ఉత్సవాలలో భాగంగా శనివారం శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవం వైభవంగా జరిగింది. సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని చూసేందుకు స్థానికుల తోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు. కళ్యాణంలో పాల్గొన్న భక్తులకు ఆలయ కమిటీ వారు తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు



అసెంబ్లీలో ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేశాక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని మర్యాద పూర్వకంగా కలిసిన సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

మధ్య తరగతి ప్రజల పరిస్థితి ఏంటి?

- పొడపాటి చక్రి

విశాలాంధ్ర–కందుకూరు రూరల్ : ఎన్ని ప్రభుత్వాలు మారిన మధ్య తరగతి వారి ఎదుగుదలకు కృషి తక్కువగా ఉంది. రాష్ట్రం మీద ఆర్థిక భారం పడితే విద్యుత్ ఛార్జీలు, ఇంటి పన్ను పెరుగుదల జరుగుతుంది. వీటి వల్ల మధ్య తరగతి కుటుంబాల జీవన విధానం కష్ట తరం అవుతుంది. మన దేశంలో ప్రభుత్వాలు పేద వారికి సంక్షేమ పథకాలు అందించడంలో తప్పు లేదు కానీ అవి రాష్ట్ర మరియు దేశ ఆదాయ పరిధిలో ఉండాలి లేకపోతే మధ్య తరగతి వారిపై భారం తప్పదు. అభివృద్ధి చెందిన దేశాలలో ఉద్యోగ లేదా వ్యాపార పన్ను కట్టే వ్యక్తికి వాళ్ళు వృద్ధులు అయ్యాక పెన్షన్ లభిస్తుంది మరియు మెరుగైన ఉచిత ఆరోగ్య, వైద్య%శీ% లభిస్తుంది. మన దగ్గర పన్నులు వెళ్లడమే తప్ప అవి కట్టిన వ్యక్తికి ఏమాత్రం ఉపయోగపడవు. మన రాష్ట్రం అయితే 11లక్షల కోట్ల పైన అప్పుల్లో ఉంది, ప్రస్తుతం తేదేపా ప్రభుత్వం రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలన్న 3 నుంచి 4 సంవత్సరాల సమయం పడుతుందని విశ్లేషకుల అభిప్రాయం. కేంద్రం కూడా అన్ని రాష్ట్రాలను సమానంగా చూడట్లేదు మరియు వారికి రాజకీయంగా ఉపయోగపడే రాష్ట్రాలకు ప్రోత్సాహం ఎక్కువగా ఉంటుందనే అభిప్రాయం ఎక్కువ శాతం ప్రజల్లో ఉంది. ఈ ప్రకారం దేశభక్తి ఉన్న మాలాంటి యువత మన దేశం ఎంత కాలానికి అభివృద్ధి చెందుతుందని వేచి చూస్తుంటారని కందుకూరు నియోజకవర్గ జై భారత్ నేషనల్ పార్టీ ఇంచార్జి పొడపాటి చక్రి పేర్కొన్నారు. ప్రస్తుతం మన రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు సంయవనం, పవన్ కళ్యాణ్ క్రియాశీలకం, నారా లోకేశ్ ప్రజా దర్బారు మరియు కందుకూరు నియోజకవర్గంలో ఇంటూరి నాగేశ్వరరావు చాకలిపాలెం వద్ద క్రియాశీలకంగా కల్వర్టు పని మొదలు వంటి అంశాలు హర్షణీయం. అలాగే భవిష్యత్తులో మేనిఫెస్టోల పరంగా ఎలా అభివృద్ధి దిశగా సాగుతారు అని ఆసక్తిగా వేచి చూస్తున్నటు చక్రి తెలిపారు.

సీజనల్ వ్యాధుల పట్ల సమీక్ష

విశాలాంధ్ర– పీలేరు :–పీలేరు మండల కార్యాలయంలో ఎంపీడీవో మరియు ఏ ఈ ఆర్డబ్ల్యూఎస్ వారు పంచాయతీ కార్యదర్శులు మరియు ఇంజనీరింగ్ అసిస్టెంట్స్‌తో సమావేశం జరిగినది. వర్షాకాలంలో వస్తున్న సీజనల్ డిసీసెస్ ప్రభల కుండ పారిశుద్ధ్య పనులపై సమీక్షా సమావేశం జరిగినది ఇందులో త్రాగునీటికి సంబంధించి అన్ని నీటి ట్యాంకులు శుభ్రం చేయడం పైప్ లైన్లు లీకేజీ గుర్తించి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయవలయునని మరియు కాలువల యందు దోమల ప్రబలకుండా మురికి నీటి కాలువలు యందు పూడికలు తొలగించి దోమలు వ్యాప్తి చెందకుండా స్ప్రే చేయడం మరియు ప్రతిరోజు వారు తీసుకున్న చర్యలు ఎంపీడీవో కార్యాలయానికి నివేదికలు సమర్పించవలసిందిగా ఎంపీడీవో అందరు కార్యదర్శులకు ఆదేశించారు.

టీడీపి అధికారంలోకి వచ్చిన తరువాత వైసిపి కార్యకర్తలపై దాడులు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : నెల్లూరు నగరంలోని ఆదాల ప్రభాకర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో శనివారం నెల్లూరు జిల్లా లోని అన్ని నియోజక వర్గాల వైసిపిఇన్చార్జిలు నాయకులు, కార్యకర్తలు సమావేశంనిర్వహించారు.నెల్లూరు జిల్లా వైసిపి అధ్యక్షుడు ఎమ్మెల్సీ చంద్రశేఖర్రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో టీడీపి అధికారం లోకి వచ్చి18 రోజులు కూడా పూర్తి కాకుండానే నెల్లూరు జిల్లా తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి వారిపై దాడులకు పాల్పడడం ఆస్తులు ధ్వంసం చేయడం చూస్తూ వుంటే బాద వేస్తుందని,రాజకీయాల్లో కష్టం నష్టం అన్నీ వుంటాయని పూలు తో పాటు రాళ్లు కూడా వేస్తారని అన్నింటికీ తట్టుకోవాలని, లేనప్పుడు రాజకీయాల్లోకి రాకుండా వుండాలని టిడిపి ఎమ్మెల్యే లు మన దగ్గరకు వచ్చినప్పుడు వారు చేసే తప్పులు నిలదీద్దాం అని వైసిపి కార్యకర్తలు కు అండగా ఉంటామని జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ చంద్ర శేఖర్ రెడ్డి తెలియ చేసారు.మాజీ మంత్రి కాకాని గోవర్ధన్రెడ్డి మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎన్నికల్లోరాష్టంలో ప్రజలు భిన్నమైన తీర్పు ఇచ్చారని ఏదైనా కొత్తగా ప్రభుత్వం ఏర్పడినప్పుడు తమ మ్యానిఫెస్టో ఎలా అమలు చేయాలి,రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేయాలి అనే దానిగురించి ఆలోచించాలి కానీ టిడిపి అధికారం లోకి రాగానే ప్రతిపక్షాలు పై విద్వంసం ఎలా చేయాలి అనే దానిమీద దృష్టి పెట్టారు,ఎన్నికల్లో గెలుపు ఓటములు సాధారణం అని గతం లో టిడిపి ఓడిపోయినప్పుడు రాష్ట్రం లో చంద్రబాబు నాయుడు పని ఐపోయింది అనుకున్నారు కానీ మళ్ళీ టిడిపి అధికారం లోకి వచ్చిందని చరిత్రలో ఓటమి చెందిన ఎన్నో పార్టీలుతర్వాతి ఎన్నికల్లో అఖండ విజయం సాధించిన సందర్భాలు చూసా,నెల్లూరు జిల్లా తో పాటు రాష్ట్రం లో కార్యకర్తలు పై దాడులు,ఆస్తులు ధ్వంసం చేస్తున్నారు,వైసిపి కార్యకర్తలు ను కాపాడు కోవడానికి నెల్లూరు జిల్లా నుండే ఒక కార్యాచరణ మొదలు పెడతామని జిల్లా లోని అన్ని నియోజక వర్గాల మాజీ ఎమ్మెల్యేలు, ఇన్చార్జి లతో మాట్లాడాను, ఏ నియోజక వర్గంలో ఐనా వైసిపి కార్య కర్తలు పై దాడులు చేస్తే వారిని కాపాడేదానికి జిల్లా పార్టీ కార్యాలయంలో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేస్తామని న్యాయ నిపుణులు తో పాటు నాయకులం అండగా ఉంటామని రాబోయే 5 సంవత్సరాల్లో వాచ్ మెన్ లాగా డ్యూటి చేస్తాం అని కార్యకర్తలుని కాపడుకుంటామని గెలుపు కైపు టిడిపి వాళ్లకు నెత్తికి ఎక్కిందని ఆ కైపు దిగితే అసలు విషయం బయట పడుతుందని వైసిపి వారు ఎవరూ వూర్లు వదిలి వెళ్ళిపోతున్నారని ఎవరూ భయపడి వూరు వదిలి పోవలసిన అవసరం లేదని మేము అండగా ఉంటామని 2029 లో మళ్ళీ వైసిపి అఖండ మెజారిటీ తో గేలవ బోతున్నామని మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి తెలియచేసారు. నెల్లూరు రూరల్ నియోజక వర్గం ఇన్చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూతాను గత 25 సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉన్నానని కానీ ఇలాంటి నీచ రాజకీయాలు తాను ఎప్పుడూ చూడలేదని రూరల్ నియోజకవర్గం లో తనని లేకుండా చేయాలని, మానసికంగా దెబ్బతీయాలి అని ఉద్దేశంతో వైసీపీలో తనకు దగ్గరగా ఉండే నాయకుడిని బెదిరించి,ఆయన ఆస్తులు వ్యాపారాలను ఇబ్బందులకు గురి చేసి నన్ను టిట్టాలి అని బెదిరించడం తో ఆయన నేను తిట్టలేను అని చెప్పడం తో వారే ఒక స్క్రిప్ట్ రాసిచ్చి దుష్ప్రచారం చేసి రాక్షసానందం పొందారని, తాను వారి కుటుంబ సభ్యులను తప్పుగా మాట్లాడినట్టు అసత్య ప్రచారాలు చేశారని అలాంటివేవీ జరగలేదని తాను క్రమశిక్షణ కలిగిన జీవితం జీవిస్తానని మూడుసార్లు ఎమ్మెల్యేగాఎంపీగాఎంతో రాజకీయ అనుభవంలోఏ ఒక్కరికి హాని చేయలేదని వీలైనంతవరకు వరకు ప్రతి ఒక్కరికి సహాయం చేశాను తప్ప ఎక్కడ ఎవరిని ఇబ్బందులు గురిచేయలేదని కానీ ప్రస్తుతం రూరల్ నియోజకవర్గంలోఅరాచకం కొనసాగిస్తున్నారని కార్యకర్తలు ఎవరు భయపడవద్దని తామంతా అండగా ఉంటామని పాదాల ప్రభాకర్ రెడ్డి తెలియజేశారు. ఎమ్మెల్సీ,గూడూరు నియోజక వర్గం ఇన్చార్జి మేరిగ మురళీధర్ మాట్లాడుతూ.రాజకీయాల్లో గెలుపు ఓటములు సర్వ సాధారణం అని వైసిపి పార్టీకి దేవుడు ఓటమి అనే ఒక పరీక్ష పెట్టాడని,వైసిపి కార్యకర్తలుకుఎక్కడ అన్యాయం జరిగినా అర్ధరాత్రి ఐనా సరే అక్కడకు వస్తామని కార్యకర్తలను కాపాడుకుంటామని ఎవరో కూడా అధైర్య పడవద్దు అని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు.ఉదయగిరి వైసిపి ఎమ్మల్యేఅభ్యర్థిమేకపాటిరాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజం అని కనీస జ్ఞానం వున్న వాళ్ళు ఎవరూ రాజకీయంగా గొడవలు చేయరని, వైసిపి కార్యకర్తలు ఎవరో భయపడవద్దు అని వైసిపి కార్యకర్తలు కు ఏదైనా హాని చేయాలని చూస్తే వడ్డీ తో సహా చెల్లిస్తామని కార్యకర్తలు ధైర్యం గా వుండాలి అని మేకపాటి రాజగోపాల్ రెడ్డి తెలియచేశారు. ఆత్మకూరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూపార్టీ కోసం కష్ట పడిన వైసిపికార్యకర్తల కు ధన్యవాదాలు అనివైసిపికార్యకర్తలు కు ఎటువంటి కష్టంఎవిచ్చినా వెంటనే వైసిపి నాయకులు,పార్టీ అండగా వుంటావని,వైసిపి పార్టీ ప్రజలకు ఎంతో మేలు చేశామని ఐనా కూడా ఏదో తెలియంది జరగడం వల్లనే ఎన్నికల్లో ఓడిపోయామని కార్య కర్తలు ఎవరూ అధైర్య పడవద్దని మేకపాటి విక్రమ్ రెడ్డి తెలియ చేశారుకావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూఎన్నికల్లోఓడిపోయినా వైసిపి పార్టీ 40 శాతం ఓట్లు సాదించిందని,ఎన్నికల్లో ప్రజలు టిడిపి కి ఒక అవకాశం ఇచ్చారని కానీ టిడిపిఅధికారంలోకిరాగానే అనేక చోట్ల దాడులుచేస్తుందని,కావలి లో కూడా అధికార పార్టీ దాడులు చేస్తుందని కేవలం ఒక సంవత్సరం రోజుల్లో అధికార పార్టీ లోపాలు బయటపడతాయని వైసిపి కార్యకర్తలు కు ఎటువంటి హానీ జరిగినా ఒప్పుకోమని అందరం అండగాఉంటామని,అధికార పార్టీ వారుతమ పార్టీ లోకిరావాలని భయపెట్టినా,ఇంకోరకంగాప్రలోభాలకు గురిచేసినా వైసిపి నీ వదిలి పోవాలిసిన అవసరం లేదని,వైసిపి వారికి ఎవరైనా అన్యాయం చేసి భవంతులు కట్టినా వాటిని మనం అధికారంలోకి వస్తె కూలగొడతాం అని,పార్టీ ఓడినా ఇంతమంది ఈ కార్యక్రమానికి రావడం సంతోషం అని 2029 లో మళ్ళీ వైసిపి పార్టీ మళ్ళీ అధికారంలోకి వస్తుందనీ ప్రతాప్ కుమార్ రెడ్డి తెలియచేసారు.

అంగన్వాడిలో బడిబాట కార్యక్రమం

విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలు మండలం కేంద్రం లో వెంకటాచలం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ విజయలక్ష్మి ఆదేశాల మేరకు కొమ్మలపూడి ఎస్సీ ఎస్టీ అంగన్వాడి కేంద్రాల నందు ఐసిడిఎస్ మడమనూరు ప్రాజెక్ట్ సుపర్వైజర్ పద్మ ఆధ్వర్యంలో శనివారం 'అంగన్వాడి బడి బాట' కార్యక్రమం చేపట్టారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో జరిగే 'బడి బాట' కార్యక్రమంలో ప్రీ ప్రైమరీ స్కూల్ అంగన్వాడి నందు 4 సంవత్సరాలు వయస్సు కలిగిన పిల్లలను అంగన్వాడీలలో చేర్పించాలని తల్లులకు సూచిస్తూ అంగన్వాడీలో పిల్లలకు పౌష్టికాహారంతో పాటు సులువైన పద్ధతులలో బోధన అందించడమే కాకుండా, పిల్లల ప్రథమ చికిత్స కొరకు మెడికల్ ఇట్లు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది సంతోషమ్మ, సీతారావమ్మ ,పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతు పనులలో నల్లవడ్ల

విశాలాంధ్ర -రాపూరు : రోడ్లలో ప్రయాణాలకు ఇబ్బంది పడుతున్న వాహన దారులకు తెలుగు దేశం పార్టీ అధికారంలోకి రాగానే రోడ్ల మరమతుల కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గత ప్రభుత్వం రోడ్ల గురించే పట్టించు కోక పోవడం వర్షం పడితే గుంతలు కానరాక ద్విచక్రవాహన దారుల ప్రమాదాలు జరుగుతున్నాయి. వాహన దారులె కాకుండా ప్రయాణీకులు కూడా ఇబ్బంది పడుతున్నారు. రాపూరు నుండి గూడూరు రూట్లో రోడ్డు గుంటలు మయం కావడంతో రాపూరు మద్దుల మడుగు నుండి చాగణం వరకు 15 కిలో మీటర్ల రోడ్డు మరమత్తు పనులకు రాపూరు మండల టిడిపి ప్రముఖులు పర్యవేక్షణలో మండల నాయకులు నల్లవడ్ల వెంటరమణా రెడ్డి అద్వర్యాన రోడ్డు మరమత్తు పనులు దగ్గర వుండి నిర్వహిస్తున్నారు.

బాబాకు వెండికిరీటం బహుకరణ



విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీలో నెలకొని ఉన్న జ్ఞాన సాయి బాబా దేవాలయంలోని బాబా విగ్రహానికి ఒక ఉద్యోగి వెండి కిరీటం చేయించి భక్తిని చాటుకున్నారు. కాలేజీ స్థాపన నుండి 20 ఏళ్లకు పైగా గర్ల్స్ హాస్టల్ పర్యవేక్షకురాలుగా ఉన్న నరసమ్మ వెండి కిరీటం బహుకరించి తన భక్తిని చాటుకున్నారు. ఆమె వికలాంగురాలిగా ఉన్నా బాబాకు కిరీటం చేయించాలని తలచి నెల నెలా కొంత పొదుపు చేసి తన కోర్కెను నెరవేర్చుకోవడం హర్షనీయమని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్వామికి వెండి కిరీటం చేయించడం తన శక్తి మించిన దయినా, బాబా పట్ల ఉన్న అచలంచల భక్తి విశ్వాసం తన సంకల్పాన్ని నెరవేర్చిందని నరసమ్మ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

వైయస్ షర్మిల టికెట్లు అమ్ముకోవడం అవాస్తవం : కిరణ్ రెడ్డి

విశాలాంధ్ర-మనుబోలు : 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఏపీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల టికెట్లు అమ్ముకున్నారని వార్తలు వస్తున్న నేపథ్యంలో నెల్లూరు జిల్లా కోవూరు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి ఆ వార్తలను ఖండించినట్లు శనివారం ప్రకటన విడుదల చేశారు.ఈ ప్రకటనలో ఆయన వైయస్ షర్మిల ఎలాంటి అవకతవకలకు పాల్పడలేదని, షర్మిల టికెట్లు అమ్ముకోవడం అవాస్తవ మని అన్నారు. వైయస్ షర్మిల టికెట్లు అమ్ముకో లేదు అని చెప్పడానికి తానే ప్రత్యక్ష సాక్షిని అని తెలిపారు. పార్టీకోసం కష్ట కాలంలో భాద్యతలు చేపట్టిన రాజశేఖర్ బిడ్డ గురుంచి ఇలా ఆధారాలు లేని అనవసరపు ఆరోపణలు చేయడం సరికాదు అన్నారు.ఇకనైనా వైయస్ షర్మిలపై పై ఆరోపణలు మానుకోవాలని సూచించారు.రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజల తరఫున ప్రజాస్వామ్య పరిరక్షణకు పోరాటం చేస్తామన్నారు. రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలను ధ్వంసం చేయడం సరికాదు అన్నారు,దీనిపై చంద్రబాబు స్పందించి ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని కోరారు. 2029 ఎన్నికలలో కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధానిగా అలాగే రాష్ట్రంలో షర్మిల ముఖ్యమంత్రిని చేసే విధంగా కాంగ్రెస్ శ్రేణులు అభిమానులు పనిచేస్తామని తెలిపారు.

పాలు పండ్లు పంపిణీ చేసిన నాయకులు

విశాలాంధ్ర-రాపూరు : ముఖ్య మంత్రిగా నారా చంద్రబాబు నాయుడు నాలుగవసారి ప్రమాణ స్వీకారం చేసిన శుభ సందర్భంగా మరియు మూడోసారి వెంకటగిరి శాసన సభ్యులుగా కురుగొండ్ల రామకృష్ణ ప్రమాణ స్వీకారం చేసిన శుభ సంద ర్భంగా రాపూరు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు దందోలు వెంకటేశ్వర్లు రెడ్డి ఆధ్వర్యంలో రాపూరు ప్రభుత్వ హాస్పిటల్ లో రోగులకు పాలు పండ్లు పంపిణీ చేసిన రాపూరు పట్టణ టిడిపి అధ్యక్షులు ఏదోటి కోటీశ్వరనాయుడు,రాపూరు మం డల టిడిపి ఉపాధ్యాక్షుడు ఖాజా మోహద్దీన్,మండల కోఅప్షన్ సభ్యులు సయ్యద్ సయీద్,రాపూరు షాదిమంజిల్ మాజీ చెర్మన్ సయ్యద్ ఆరీఫ్,మండల నాయకులు సయ్య ద్ షఫీ,సంకల పాపయ్య,నాగా గోవర్ధన్ రెడ్డి, సిగిచ్చల మహేష్, గౌస్ బాషా, లతీఫ్, హరి కృష్ణ రెడ్డి, హాస్పి టల్ డాక్టర్లు తో కల సి పెషట్లకు పాలు పండ్లు పంపిణి చెసారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది, టిడిపి స్థానిక నాయకులు, కార్యకర్త లు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్యాలయము: ఉదయగిరి

శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

టెండరు ప్రకటన

ఆర్.సి.నెం. 34/2024 తేది: 23.06.2024

శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, ఉదయగిరి మండలం, ఉదయగిరి గ్రామపంచాయతీకి చెందిన ఈ క్రింద షెడ్యూలులో కనబరిచిన పారిశుద్య సిబ్బంది మరియు పిడబ్ల్యూఎస్ స్కీమ్ సిబ్బందిని సరఫరా చేయుటకు ఎదురుగా పొందుపరిచిన టెండరు దరావత్తు రుసుము చెల్లిచి సీల్డు టెండర్లు తేది: 24.06.2024 ఉదయం 11.00 గంటల నుంచి మధ్యాహ్నం 2.00 గంటల వరకు ఉదయగిరి గ్రామ పంచాయతీ కార్యాలయములో స్వీకరించబడును. సదరు టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 3.00 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షమున తెరవబడును. సదరు వివరములు కార్యాలయ పని వేళలలో తెలుసుకొనవచ్చును.

స. నెం.	వివరములు	టెండరు ధరావత్తు
1	తేది: 01.04.2024 నుండి 31.03.2025ది వరకు ఒక సంవత్సరము కాలమునకు గ్రామ పంచాయతీ ఏరియాలలో శుభ్రముగా చిమ్ముటకు (మరియు) సైడు కాలువలు శుభ్రము చేయుటకు స్వీపర్లు 21 (ఇరవై ఒకటి) మరియు రక్షిత మంచి నీటి సరఫరా చేయు పంపు ఆపరేటర్లు - 8 (ఎనిమిది) మంది మొత్తము సిబ్బంది - 29 మందిని సప్లయి చేయుటకు కాంట్రాక్టు పద్ధతిపై నియామకం మీద మనిషి ఒకటికి రోజు ఒకటికి రేటు నెల1కిరేటుసమోదుచేయవలెను.సప్లయిచేయు మొత్తము29మంది ని గ్రామపంచాయతీకి సంబందించిన ఇతర పనుల నిర్వహణకు వినియోగించబడును.	1000/-

గమనిక: పై తెలిపిన టెండర్లు తేదీ యందు అనివార్య కారణముల వలన ప్రభుత్వ సెలవు దినముగా ప్రకటించిన యెడల మరుదినమునకు వాయిదా వేయబడునని తెలియజేయడమైనది.

సం/- ఎస్.కె. కరిముల్లా, పంచాయితీ కార్యదర్శి,
ఉదయగిరి గ్రామ పంచాయితీ, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా.

విద్యుత్‌శాఖమంత్రికి ఇంటూరి శుభాకాంక్షలు

విశాలాంధ్ర- కందుకూరు రూరల్: అద్దంకి శాసనసభ్యులు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ని శనివారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువా బొకే తో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియ జేసిన కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు.

వెంకన్నపాలెం సర్పంచ్‌ను పరామర్శించిన మేకపాటి

విశాలాంధ్ర-ఉదయగిరి: దుత్తలూరు మండలం వెంకన్నపాలెం గ్రామ పంచాయతీ సర్పంచ్ టి. పెదవెంగయ్య సతీమణి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఉదయగిరి నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి మేకపాటి రాజగోపాల్ రెడ్డి శనివారం వెంకన్నపాలెం లోని సర్పంచ్ వెంగయ్య నివాసం కి చేరుకుని కుటుంబ సభ్యుల ని పరామర్శించారు. అన్ని వేళల ఆ కుటుంబం కి అండగా ఉంటామని తెలిపారు. ఆయన వెంట దుత్తలూరు మండల పార్టీ అధ్యక్షులు దొంతిరెడ్డి వాసుదేవ రెడ్డి,జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ దొంతిరెడ్డి జయ సింహా రెడ్డి సీనియర్ నాయకులు తుమ్మల వెంగయ్య చౌదరి, వెంకటరెడ్డి,టి. మాల్యాద్రి ,అన్నంరెడ్డి వెంకటేశ్వర్లు రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

డయేరియా నివారణపై చర్యలు తీసుకోవాలి: కలెక్టర్

విశాలాంధ్ర-ఉదయగిరి: డయేరియా నివారణ పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ ఎం. హరినారాయణన్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాల యంలో డయేరియా నివారణ మాసోత్సవాలపై జిల్లా కలెక్టర్ ఎం. హరి నారాయణన్ విద్యా వైద్య ఆర్ డబ్ల్యుఎస్ శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జులై ఒకటో తేదీ నుంచి 30వ తేదీ వరకు జరిగే డయేరియా నివారణపై తీసుకోవాల్సిన చర్యలు, తదితర ప్రణాళికలు తయారుచేసి జిల్లా అధికారులకు నివేదిక అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఈవోపీఆర్డి వైద్య ఆరోగ్య ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వార్ల కళ్యాణం

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన క్షేత్రం నందు శనివారం సందర్భంగా ఉదయం గం.4 అభిషేకం గం.10.30. కి స్వామి వార్ల కళ్యాణోత్సవం,సాయంత్రంగం.5.30. లకు చెంచులక్ష్మీ, ఆదిలక్ష్మి సమేత నరసింహ స్వామివారికి తిరుచ్చి పల్లకి సేవ ప్రధానార్చకులు, వేదపండితుల మంత్రోచ్ఛరణలతో మంగళ వాయిద్య, గిరిజనుల వాయిద్య నడుమ సహస్రదీపాలంకరణ సేవ (ఊంజల్ సేవ) వైభవంగా నిర్వహించడమైనది భక్తులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా క్యూలైన్ల ఏర్పాట్లు, మంచి నీరు సరఫరా, అన్నదానం మొదలగు కార్యక్రమాలు ఉప కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి కే.విజయ సాగర్ బాబు ప్రత్యక్ష పర్యవేక్షణలో జరిగింది. జేష్ఠ పౌర్ణమి సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు సాయంత్రం 6.00 గం లకు తిరుచ్చి క్షేత్రోత్సవం అత్యంత వైభవముగా నిర్వహించడంజరిగింది

ఒక చేత్తో పుస్తకాన్ని మరొక చేత్తో గురువు చేయి పట్టుకుంటే

ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు : ఆచార్యసుందరవల్లి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : కొండాయపాళెం లోని నగర పాలక ప్రాథమిక పాఠశాల లో శుక్రవారం రాత్రి నేను బడికి పోతా కార్యక్రమం లో భాగంగా బడి ఉత్సవం మరియు పాఠశాలకు 105 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యం భాస్కర్ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప కులపతి ఆచార్య జి. యం సుందరవల్లి విచ్చేసి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రి భాయి చిత్ర పటాలకు పుష్పాంజలి ఘటించి మాట్లాడుతూ రాష్ట్రపతి అవార్డు గ్రహీత అయిన ప్రధానోపాధ్యాయుడు యం భాస్కర్ రావు ని ప్రత్యేకంగా అభినందించారు.పిల్లలందరూ ఒక చేత్తో పుస్తకాన్ని మరొక చేత్తో గురువు చేయి పట్టుకుంటే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చునని హితవు పలికారు. తల్లిదండ్రులు కూడా పిల్లల మానసిక మరియు వ్యక్తిత్వ వికాసం పెంపొందేలా చిన్న పిల్లల స్థాయి నుంచి జాగ్రత్త తీసుకోవాలన్నారు. ఈ ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి మరియు మౌలిక సదుపాయాల కల్పన లో తోడ్పాటు అందించిన దాతలను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం నవోదయ విద్యాలయ సమితి -2024 , వి పి ఆర్ విద్య -2024 లో సీట్లు సాధించిన ఆరు మంది విద్యార్థులకు సర్టిఫికెట్, మెడల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐ. ఆర్.యస్. అధికారి డాక్టర్ ఉషా కిరణ్,ఏ యం ఓ. జి సుధీర్ బాబు, డిప్యూటీ ఈ ఓ. కె.ప్రసన్న లక్ష్మీ 20 వ డివిజన్ కార్పొరేటర్ చేజర్ల మహేష్ బాబు, డాక్టర్ కె.సునీత మరియు అధ్యాపకులు యం ఈ ఓ లు అబ్దుల్ హమీద్, మురళీధర్,బిటిఏ నాయకులు మాస్‌ప్రసాద్, పి. వేణుగోపాల్, ఆదినారాయణ, విద్యార్థులు తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి

కలుషిత మంచినీటి

బావిని పరిశీలించిన సీఈఓ,డిపిఓ

విశాలాంధ్ర - అనంతసాగరం : అనంతసాగరం మండల కేంద్రంలో అతిపురాతన బట్టేపాడు మంచినీటి బావి ప్రక్కనే ప్రవహిస్తున్న కాలువలోని కలుషిత నీరు బావిలోకి చేరడంతో అత్యధిక మోతాదులో అలుఫిత వ్యర్థాలు ఉన్నట్లు గతంలో వచ్చిన వార్తలకు ప్రజలను అప్రమత్తం చేసే దిశగా స్వయంగా నెల్లూరు జడ్పీ సీఈవో రామ నాయుడు,జిల్లా పంచాయతీ అధికారి సుస్మిత రెడ్డి, శనివారం స్థానిక గ్రామంలోని బట్టేపాడు మంచినీటి బావిని పరిశీలించారు. ఈ సందర్భంగా డిపిఓ సుస్మిత రెడ్డి మాట్లాడుతూ బావి ప్రక్కనే ఉన్న కాలువలోని కలుషిత నీరు బావిలోకి నీరు లిక్ కాకుండా కొంత దూరం పైపులు వేసి కాంక్రీట్ తో బ్లాక్ చేసి ఉన్నారని, దీనివల్ల చూసేదానికి నీరు సేఫ్ గా ఉన్నప్పటికీ , నీటిలో ఏమైనా బ్యాక్టీరియా కాలుష్యం ఉందో లేదో నీటి శాంపిల్ ను ఆర్డబ్ల్యూఎస్ వారు తగు పరీక్షలకు పంపిచారని తెలిపారు. గ్రామ ప్రజలు కొన్ని దశాబ్దాల కాలం నుండి ఆ బావినీటినే తాగడానికి ఇష్టపడుతున్నందున, బావినీటిని కాచి చల్లార్చిన తర్వాతే త్రాగాలని, లేకుంటే కలుషిత నీటి వల్ల నీ ఈ నీటిని వాడే కుటుంబాలకు అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని గ్రామ ప్రజలకు ఆరోగ్యపరమైన కౌన్సిలింగ్ ఇచ్చారు.అనంతరం గ్రామంలోని పలు మినరల్ వాటర్ ప్లాంట్లలో వాటర్ టెస్ట్ చేసి టీడీఎస్ లెవల్ ఎంతుందో వివరాలతోపాటు కెమికల్ అండ్ బయలాజికల్ రెసియో తెలపాలని స్థానిక కార్యదర్శికి పలు సూచనలు చేస్తూ, సోమవారం నుండి కేంద్ర ప్రభుత్వ సూచనలతో 'స్టాప్ డయేరియా' ప్రోగ్రాం స్పెషల్ డ్రైవ్ ప్రారంభిస్తామని, జిల్లాలోని అన్ని మండలాలలో ప్రతి పంచాయతీ రిగ్గింగ్ వాటర్ సోర్సెస్ టెస్ట్ కిట్ల ద్వారా జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించి బయోలాజికల్ కాలుష్యం నిర్ధారణ కొరకు పలు టెస్టు చేయాలని చెప్పారన్నారని తెలుపుతూ,గ్రామాలలో మురికి నీరు నిల్వ ఉంచకుండా చర్యలు తీసుకుంటూ మంచినీటి ట్యాంకులలో క్లోరినేషన్ చేయాలని అధికారులకు పలు సూచనలు చేశారు. మండల తాహసీల్దార్, ఎంపీడీవో, ఎంఈఓ లు, ఐసిడిఎస్ , వైద్య అధికారులు అందరూ ఒక టీం గా కలిసి సోమవారం నుండి గ్రామాలలో ప్రతి ఇంటికి డోర్ టు డోర్ సర్వే చేస్తూ ప్రజల్లో అవగాహన కార్యక్రమాన్ని చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌పిఓ నారాయణ, పంచాయతీ సెక్రెటరీ, గ్రామ సర్పంచ్ శోభ, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సమాజంలో సహకార బ్యాంకుల పాత్ర కీలకం

బిఎస్ రాంబాబు ఏఐబిఈఏ నాయకులు

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు : సమాజంలో సహ కార బ్యాంకుల పాత్ర చాలా కీలకమైనదని ఏఐబిఏ నాయకులు రాంబాబు అన్నారు. ఐబీఏ అనుబంధ సంఘమైన సహకార బ్యాంకు ఉద్యోగుల రాష్ట్రస్థాయి సమావేశాలు శనివారం నెల్లూరులోని ఓ ఫంక్షన్ హాల్లో ప్రారంభం అయ్యాయి. రెండు రోజులు జరిగే ఈ సమావేశాల సందర్భంగా ప్రారంభ ఉపన్యాసం చేసిన రాంబాబు మాట్లాడుతూ సహకార రంగాన్ని బలోపేతం చేయడానికి బ్యాంకు ఉద్యోగులలో ముఖ్యంగా బ్యాంకు ఉద్యోగులలో మన సంఘం యొక్క సభ్యత్వాన్ని పెంచాలని అలా చేసిన నాడే సంఘం పటిష్టమవుతుందని సంఘం పటిష్టమైన నాడే మన సమస్యలను పోరాటం చేసి సాధించుకోవచ్చునన్నారు. అందుకు ఉదాహరణ ఏఐబిఈఏ జాతీయ బ్యాంకులు తమ పోరాటాల ద్వారా తమ జీతభత్యాలను పెంచేందుకు మేనేజ్మెంట్‌తో ఒప్పందానికి రావడం జరిగిందని మార్చి 8 తేదీ జరిగిన ఈ ఒప్పందాలతో ఇటు ఎల్ఐసి ఉద్యోగులకు కూడా ఎల్ఐసి చైర్మన్ ఈ యాజమాన్యం వారి జీతాలు పెంచేందుకు ఒక అంగీకారానికి వచ్చాయన్నారు. ఇది బ్యాంకు ఉద్యోగుల సంఘం ఏఐబిఈఏ యొక్క పోరాట ఫలితం. అందుకు కారణం బ్యాంకు ఉద్యోగుల సంఘంలో పటిష్టమైన సంఘంగా ఉండటమే అని అందుకే సహకార బ్యాంకు ఉద్యోగుల సంఘాల్లో కూడా ప్రతి ఒక్కరూ సభ్యులై ఈ సంఘాన్ని పటిష్టం చేసిన నాడు మన సమస్యలను పరిష్కరించేందుకు అవకాశం ఉందని దానిపైన ఈ రెండు రోజులు జరిగే ఈ సమావేశాలలో సుదీర్ఘమైన చర్చలు జరిపి ఒక నిర్దిష్టమైన పోరాట కార్యాచరణను రూపొందించుకోవాలని అన్నారు ప్రభుత్వాలు మారాయి అయినా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎన్నో విధాలుగా బ్యాంకింగ్ రంగాన్ని ప్రైవేటు పరం చేయాలనే ఆలోచనను యూనియన్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ఏది ఏమైనా సంఘాన్ని పటిష్ట పరచాలంటే సభ్యత్వము చాలా అవసరం అన్నారు. అలాగే సహకార బ్యాంకు లు సమాజంలో ఒక కీలకమైన పాత్ర వహిస్తున్నాయని వాటిని పటిష్టం పంచుకోవాల్సిన అవసరం ఉద్యోగుల పైన ఉన్నది అని ప్రభుత్వాలు మారిన ఉద్యోగులు పటిష్టమైన పోరాటపటిమతో నిలబడిన నాడు ఈ సహకార రంగానికి ఈ ఎటువంటి ఢోకా ఉండదని రాంబాబు అన్నారు. ఈ సమావేశంలో సహకార బ్యాంకు ఉద్యోగుల సంఘం నాయకులు మాధవరావు, రాధాకృష్ణమూర్తి కెవిఎస్ప్రవికుమార్,రామానాయుడు జాతీయ బ్యాంకు ఉద్యోగుల సంఘం నాయకులు ఉదయ్ కుమార్, సుమన్, టి రామారావు, వైఎస్ఆర్ కె ప్రసాద్, జి నారాయణరెడ్డి, ఎస్ ఉషారాణి, వై దయాకర్ రెడ్డి, సి హెచ్ శ్రీనివాసులు, సుబ్బారెడ్డి, హరిత,వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.